

# ఆహ్వానం

**ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153 వ జయంత్యుత్సవం సందర్భంగా**

**సాహితీ సదస్సు - క్లస్టర్ యూనివర్సిటీ మరియు**

**ప్రకాశం పంతులు గారి విగ్రహస్థాపన కమిటీ, కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో**

## కర్నూలు నగర స్థాయి డిగ్రీ కళాశాలల విద్యార్థులకు క్విజ్ / ప్రహేళిక పోటీ

### అంశం : స్వాతంత్ర్యోద్యమం - ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి పాత్ర

**తేది: 21-08-2025 , సమయం : ఉ॥ 10గం॥ల నుండి 1:30 గం॥ల వరకు**
**వేదిక : క్లస్టర్ యూనివర్సిటి వర్చువల్ హాలు/ సమావేశ భవనం.**

**గమనించవలసిన అంశాలు :**

1. ప్రతి కళాశాల నుండి క్విజ్ పోటీలో పాల్గొనుటకు చక్కగా తయారుపడిన ఇద్దరు విద్యార్థులు రావాలి. కళాశాల ప్రధానోధ్యాయుల అనుమతి తీసుకోవాలి. కాలేజీ ఐ.డి.తో రావాలి.
2. పాల్గొనదలచిన విద్యార్థులు తాము 20-08-2025 తారీఖు నాటికి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకోవటానికి సంప్రదించవలసిన వాట్సాప్ నెం. 9440834017, 9490405528
3. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయబడతాయి.
4. గెలుపొందిన వారికి నగదు పారితోషికం మరియు జ్ఞాపిక, సర్టిఫికెట్స్ అందజేయబడతాయి. 23-08-2025 నాడు కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగే సదస్సులో బహుమతి ప్రదానం జరుగుతుంది.
5. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ , విలువైన పుస్తకాలు బహుకరించబడతాయి.
6. పాల్గొనే విద్యార్థులకు కరివేణ సత్రం వారి సౌజన్యముతో క్విజ్ అనంతరం భోజన సదుపాయం ఉన్నది.
7. క్విజ్‌లో పాల్గొనే విద్యార్థులు 21-08-2025 గురువారం ఉదయం సరిగ్గా 9.30 గం॥లకు హాజరు కావలసి ఉంటుంది.

డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులకు, సంబంధిత అధ్యాపకులు
విద్యార్థులను ప్రోత్సహించి క్విజ్ పోటీల్లో పాల్గొనేట్టు చూడగలరని కోరుతూ ధన్యవాదాలు

ఆహ్వానించువారు

**శ్రీ కురాడి చంద్రశేఖర కల్కూర గారు**
అధ్యక్షులు
ప్రకాశం పంతులు గారి విగ్రహస్థాపన కమిటీ, కర్నూలు.

**ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు గారు**
రిజిస్ట్రార్, క్లస్టర్ యూనివర్సిటి
కర్నూలు.

తెలుగు శాఖ
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.
(www.sjcknl.edu.in)
(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)

## సాహితీ సదస్సు – క్లస్టర్ విశ్వవిద్యాలయము – క్విజ్ /ప్రహేళిక పోటీ

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి 153వ జయంతి ఉత్సవం సందర్భంగా సాహితీ సదస్సు- క్లస్టర్ విశ్వవిద్యాలయము మరియు ప్రకాశం పంతులు గారి విగ్రహ స్థాపన కమిటీ కర్నూలు వారు సంయుక్తంగా కర్నూలు నగర స్థాయి డిగ్రీ కళాశాలల విద్యార్థులకు “**స్వాతంత్రోద్యమము - టంగుటూరి ప్రకాశం పంతులు గారి పాత్ర**” – అనే అంశం పై 21-08-2025 గురువారము నాడు క్లస్టర్ విశ్వవిద్యాలయము సిల్వర్ జూబ్లీ కళాశాలలో క్విజ్/ప్రహేళిక పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల నుండి బి. రమేష్ - తృతీయ సవత్సరము స్టాటిస్టిక్స్ మరియు బి. శాంతి కుమార్ తృతీయ సంవత్సరము బి. కాం. అనే ఇద్దరు విద్యార్థులు కళాశాల తెలుగు అధ్యాపకుల పర్యవేక్షణలో ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో మా కళాశాల విద్యార్థులు తృతీయ స్థానములో నిలిచారు. ఇందులో భాగంగా వారు **వెయ్యి రూపాయల నగదు మరియు ప్రశంస పత్రము, జ్ఞాపికను బహుమతిగా పొందారు.** మా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.వి. సత్యనారాయణ గారు విజేతలైన విద్యార్థులను మరియు తెలుగుశాఖ అధ్యాపకులను అభినందించారు.

### కార్యక్రమ ప్రయోజనాలు :

1. టంగుటూరి ప్రకాశం పంతులు గారి జీవిత విశేషాలను తెలుసుకున్నారు.
2. దేశభక్తి భావాలను పెంపొందించుకున్నారు.
3. విద్యార్థులలో పోటీతత్వము అలవడుతుంది.
4. విద్యార్థులలో అవగాహనా సామర్థ్యము పెరుగుతుంది.

## ఈకార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు:






30.08.2025 08:39


CLUSTER UNIVERSITY
KURNOOL